క్లుప్తంగా

సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలి

జగద్గిరిగుట్ట: సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సహకరించాలని జగద్గిరిగుట్ట సబ్ స్టేషన్ అధికారులు తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో 12వ తేదీన చంద్రానగర్ కమ్యునిటీ హాల్ వద్ద, 13వ తేదీన భగత్‌సింగ్ నగర్ గవర్నమెంట్ స్కూల్ వద్ద, 14వ తేదీన దేవమ్మ బస్తీ గణేష్ మండపం వద్ద, 15వ తేదీన రాజీవ్ గ్రహకల్ప, సంజయ్‌పురి కాలనీలలో కమ్యునిటీ హాల్ వద్ద బిల్లులు చెల్లించవచ్చని సిబ్బంది తెలిపారు

నేడు జీఓ. 59 దరఖాస్తుదారుల ఆందోళన

సుభాష్‌నగర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో జీవో 59 దరఖాస్తుదారుల ఇళ్ల కూల్చివేతలను నిరసనగా మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నేత కూన శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నారు. ఉదయం 10.00 గంటలకు కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ఆందోళన కార్యక్రమానికి జీవో 59 దరఖాస్తుదారుల, బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని బీజేపీ కార్యాలయంలో ఓ ప్రకటనలో కోరింది.

ఓటర్ నమోదుకు విశేష స్పందన



గురుమూర్తినగర్‌లో ఓటర్‌గా నమోదు చేసుకునేందుకు వచ్చిన ప్రజలు

రంగారెడ్డినగర్: రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి గురుమూర్తినగర్‌లో ఆదివారం నిర్వహించిన నూతన ఓటర్ నమోదు, తప్పుల సవరణను కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కాలనీ ప్రెసిడెంట్ హర్షద్ ఆధ్వర్యంలో మాదర్సా ఇస్లామియా నూర్-ఉల్-ఉలూమ్ మసీద్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఓటర్ నమోదుకు స్థానికులు హాజరై తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

వ్యర్థాల పారబోత..



గాజులరామారం-లాల్‌సాహెబ్‌గూడ దారిలో రోడ్డు పక్కన వ్యర్థాలను పారబోస్తున్న దృశ్యం

సుభాష్‌నగర్: ఓ వైపు అధికారులు రోడ్డు పక్కన పరిసరాలను పరిశుభ్రం చేస్తుంటే, మరోవైపు కొంతమంది తమకేమీ పట్టనట్టు చెత్తతో కూడిన వ్యర్థాలను రోడ్డు పక్కనే పారబోస్తున్నారు. లాల్‌సాహెబ్‌గూడకు వెళ్లే దారిలో నిత్యం వాహనాలలో వ్యర్థాలను తీసుకువచ్చి పట్టపగలే పారబొస్తున్నారు. దీంతో ఆ రోడ్డు మొత్తం అపరిశుభ్రంగా మారింది. సంబంధిత అధికారులు ఇలాంటి వ్యక్తులపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


ఎల్లమ్మ, నాగదేవతకు ప్రత్యేక పూజలు



శ్రీఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఆలయ ధర్మకర్త మేకల వెంకటేష్, కమిటీ సభ్యులు

నిజాంపేట్: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని నిజాంపేట్‌లోని శ్రీఎల్లమ్మ, నాగదేవత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త మేక నాగేష్ ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ, ప్రత్యేక అలంకరణ, అభిషేకం, కుంకుమార్చనలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ పూజా కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్ మేకల వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వెండి కిరీటంతో అమ్మవారికి అలంకరణ



నల్లపోచమ్మ అమ్మవారికి వెండి కిరీటాన్ని అలంకరిస్తున్న ఆలయ శ్రీనివాస్‌రెడ్డి

చింతల్: చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి ఆదివారం ఆలయ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి దంపతులు తమ సొంత ఖర్చులతో చేయించిన వెండి కిరీటాన్ని అలంకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మహ్మద్ రఫీ, భగత్ సింగ్‌నగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సామ్రాట్, సాంబయ్య, ఉప్పలయ్య, బిక్షపతి, తిరుపతి, సుభాష్, శ్రీధర్‌గౌడ్, రాజు, కుమార్ యాదవ్, మహేందర్, సాయికిరణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

10 గంటలకు 10 నిమిషాలు

◆ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి ప్రభుత్వ వైద్య కళాశాల మంజూరు కావడంతో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి మారయ్య, నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సోమేష్, డివిజన్ల అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్‌లు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

కుత్బుల్లాపూర్: సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో చింతల్‌లోని కార్యాలయంలో జరిగిన ఆదివారం పది గంటలకు పది నిముషాలు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇందులో భాగంగా కార్యాలయ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేయడంతో పాటు పూల కుండీల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చెత్త పేరుకుపోకుండా, నీళ్లు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ ఉమారాణి, సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

◆ ప్రగతియాత్రలో భాగంగా ఎమ్మెల్యే సుభాష్‌నగర్ డివిజన్ పరిధి వెంకటాద్రినగర్‌లో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వెంకటాద్రినగర్ హౌసింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ 6వ వార్షికోత్సవ సమావేశంలో పాల్గొన్నారు. వెంకటాద్రినగర్‌లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వ్యవస్థలను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేకు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ తదితరులు ఉన్నారు.

◆ షాపూర్ నగర్ రైతు బజార్ పోచమ్మ ఆలయం వద్ద బోనాల ఉత్సవంలో, జీడిమెట్ల డివిజన్ శ్రీనివాస్‌నగర్‌లోని శ్రీకృష్ణ ఆలయం వద్ద జరిగిన శ్రీజగన్నాథ రథయాత్రలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుండిగల్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

◆ గాజులరామారం డివిజన్ చంద్రగిరినగర్, జగద్గిరిగుట్ట డివిజన్ శివానగర్‌లకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు గట్టుపల్లి ఆంజనేయులుయాదవ్, మాణిక్‌యాదవ్, పండరి యాదవ్, కురుమ శివాయాదవ్, గంగాపురం విఠల్ యాదవ్ లు 250 మందితో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, ఎంటమాలజీ అధికారి ఉమారాణి

బీఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు



బీజేపీలో చేరిన వారికి కుండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిమయ పాలనను కొనసాగిస్తోందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. అడ్వకేట్ శివానందం, డాక్టర్ మనోజ్‌లతో పాటు పలువురు సోషల్ వర్కర్లు, డాక్టర్లు, అడ్వకేట్లు ఆదివారం గాజులరామారంలోని బీజేపీ అసెంబ్లీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీలో చేరారు. వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ... ఉన్నత చదువులు పూర్తి చేసిన ఎంతో మంది యువత ప్రభుత్వ ఉద్యోగాలపై గంపెడాశతో ఉన్నారన్నారు. కాని అధికార యంత్రాంగం పరీక్ష లీకేజీలతో యువత జీవితాలతో ఆటలాడుతున్నారని ఆరోపించారు. జీవో 58, 59లతో ప్రభుత్వం పేద ప్రజలు భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందన్నారు. డిమాండ్ నోటీసులు అందుకున్న జీవో 59 దరఖాస్తుదారుల ఇళ్లను కూల్చివేయడం దారుణమన్నారు. బీఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పేరోజులు దగ్గర్లోనే ఉన్నాయని, రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

‘జీఓ.59 పేదలకు గుదిబండగా మారింది’



ప్రభుత్వ విప్ శంభీపూర్‌రాజును కలిసిన మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి

కుత్బుల్లాపూర్: ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ.59 పేద ప్రజలకు గుదిబండగా మారింది. ఇప్పటికే కుత్బుల్లాపూర్, బాచుపల్లి, దుండిగల్ మండలాల పరిధిలో రెవెన్యూ అధికారులు కూల్చివేతల పర్వం కొనసాగిస్తుండగా పలువురు ఆదివారం ఎమ్మెల్సీ, శాసనమండలి విప్ శంభీపూర్ రాజు నివాసానికి వెళ్లి తమ గోడును చెప్పుకొచ్చారు. 2014 జీవో ప్రకారం పాఠశాలల యాజమాన్యాలకు 10 శాతం కడితే క్రమబద్ధీకరణ చేపడుతామని అప్పట్లో చెప్పి ఇప్పుడు ఏకంగా 50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు కట్టమని నోటీసులు జారీ చేయడం అదేవిధంగా కూల్చివేతలు చేపడతామని జేసీబీలతో వస్తున్నారని అన్నారు. ఈ విషయంపై ప్రభుత్వంతో మాట్లాడాలని మేడ్చల్ జిల్లా ట్రస్మా ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి అభ్యర్థించారు. అదే విధంగా వివిధ ప్రాంతాల్లో పలు సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకురాగా వెంటనే అధికారులకు ఫోన్ చేసి సమస్యను వివరించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుత్బుల్లాపూర్ గాజులరామారం దుండిగల్ నిజాంపేట్ కొంపల్లి ప్రాంతాల నుంచి పలువురు ఎమ్మెల్సీ నివాసానికి వెళ్లి సమస్యలు ఏ కరువు పెట్టారు.

పార్కు స్థలం అక్రమంగా డ్రైనేజీ లైన్ నిర్మాణం



ప్రశాంతి గోల్డెన్‌హిల్స్ కాలనీపార్కు గుండా వేసిన డ్రైనేజీ లైన్



ప్రశాంతి గోల్డెన్ హిల్స్ పార్కులో నిరసన తెలుపుతున్న కాలనీవాసులు, బీజేపీ నాయకులు

నిజాంపేట్: పార్కు స్థలం గుండా అక్రమంగా ఓ ప్రైవేట్ అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన డ్రైనేజీ లైన్‌ను వేయడం దారుణమని.. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారని నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు ఆకుల సతీష్ అన్నారు. ఆదివారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రశాంతి గోల్డెన్ హిల్స్ కాలనీ పార్కులో కాలనీ వాసులతో కలిసి బీజేపీ నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్కు స్థలాన్ని అభివృద్ధి చేయని అధికారులు అందులోంచి ఓ ప్రైవేట్ అపార్ట్‌మెంట్ డ్రైనేజీ లైన్ ఏర్పాటుకు ఎలా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు. ఈ విషయమై ఫిర్యాదులు చేసినా అధికారుల్లో ఉలుకు పలుకు లేదని.. స్పందించకుంటే కాలనీ వాసులతో కలిసి తామే డ్రైనేజీ లైన్‌ను తొలగిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ నిజాంపేట్ కార్పొరేషన్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

13 నుంచి కొంపల్లి దుర్గామాత కల్యాణ మహోత్సవం

కుత్బుల్లాపూర్: కొంపల్లిలోని శ్రీదుర్గా మాత, శ్రీ మహంకాళి ఆలయంలో అమ్మవార్ల కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు కొంపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు జంద మంజుల కుమార్‌గౌడ్, ఖైరి శ్రీవిద్య ప్రశాంత్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 13న సాయంత్రం 6గంటలకు గంగతెప్పకు వెళ్లడం, 14న ఉదయం 10గంటలకు మహంకాళి అమ్మవారి కల్యాణం, మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నదానం, రాత్రి 9 గంటలకు దుర్గామాత కల్యాణం, 16వ తేదీ సాయంత్రం 5 గంటలకు అమ్మవార్లకు బోనాల ఊరేగింపు ఉంటుందన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

కుత్బుల్లాపూర్: విద్యుత్ ఫీడర్ల నిర్వహణ, చెట్ల కొమ్మల తొలగింపు నేపథ్యంలో సోమవారం విద్యుత్ సరఫరాలో ఆటంకం కలుగనుందని కొంపల్లి సబ్‌స్టేషన్ ఏఈ ఓ ప్రకటనలో తెలియజేశారు. 11కేవీ కార్తీక వనం ఫీడర్ పరిధిలో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు దూలపల్లి వీకర్ సెక్షన్, అయ్యప్పకాలనీ, గంగాస్తాన్, కార్తీకవనం, ఫారెస్ట్ అకాడమీ, ఐజాంట్ పరిశ్రమ ప్రాంతాల్లో సరఫరా ఉండదు.

కుత్బుల్లాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

కుత్బుల్లాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల రీకండక్టరింగ్ పనుల కారణంగా సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు కుత్బుల్లాపూర్ ఏఈ రవీందర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. మోడీ బిల్డర్స్, వెంకన్న హిల్స్, వెంకటేశ్వరనగర్, భూమిరెడ్డినగర్, ప్రశాంత్‌నగర్, సీపీఆర్ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలని ఏఈ కోరారు.

◆ నిజాంపేట్: 11కేవీ ప్రగతినగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రగతి స్కూల్, ఎన్టీఆర్ పార్కు, అపురూప, బచ్‌పన్ స్కూల్ ప్రాంతాల్లో, 11కేవీ డాక్టర్స్ కాలనీ కేబుల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు బాపిస్ట్ చర్చి, తిరుమల ఫర్నీచర్, ప్రభుత్వ పాఠశాల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

అమ్మవారి చల్లనిచూపు ప్రజలపై ఉండాలి



బీజేపీ నేత మల్లారెడ్డిని సత్కరిస్తున్న ఎల్లమ్మ, పోచమ్మ ఆలయ కమిటీ

సుభాష్‌నగర్: గాజులరామారం డివిజన్ కైసర్‌నగర్‌లోని ఎల్లమ్మ, పోచమ్మ.. ఆలయాల్లో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవార్ల చల్లని చూపులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలన్నారు. డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్ నేత, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సాయిబాబా, డివిజన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రావు, కోశాధికారి బాలకృష్ణ, బీజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మంగమ్మ, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు గోపాల్, రాములు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే మహిళాభివృద్ధి సాధ్యం



కొలన్ హన్మంతరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళలు

జగద్గిరిగుట్ట: కాంగ్రెస్ పార్టీతోనే మహిళాభివృద్ధి సాధ్యమని.. ఎందరో మహిళలకు ఉన్నత హోదాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి అన్నారు. ఆదివారం మాజీ కౌన్సిలర్ వరమ్మ ఆధ్వర్యంలో రాజీవ్‌గృహకల్ప, శ్రీరామ్‌నగర్, కూన మహాలక్ష్మినగర్‌లకు చెందిన 150 మంది మహిళలు కొలన్ హన్మంతరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి హన్మంతరెడ్డి మాట్లాడుతూ.. దేశ రాజకీయాలను మర్చగలిగే సత్తా మహిళలకు ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మహిళలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్‌లను అందిస్తామన్నారు. కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేలా అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడి, మాజీ వార్డ్ మెంబర్ గణేష్, శ్రీనివాస్ చారి, వీరారెడ్డి, మాధవ్‌రెడ్డి, లాయక్, జేమ్స్, మహిళ కాంగ్రెస్ నాయకులు కౌసల్య, కమల తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం



వినాయకనగర్‌లో డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న మేడ్చల్ జిల్లా బీజేపీ కార్యదర్శి భరతసింహారెడ్డి

కుత్బుల్లాపూర్: బస్తీలు, కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని బీజేపీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి అన్నారు. ఆదివారం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కురుమ బస్తీ, వినాయకనగర్ బస్తీల్లో నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిశీలించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి కొత్త డ్రైనేజీ పైపులైన్‌లు వేయించడంతో పాటు, రోడ్లకు మరమ్మతులు చేపట్టేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట సత్తయ్య, నార్లకంటి దుర్గయ్య, ఉలిపి మల్లేష్, నందు గౌడ్, వీరేశం,వనజ, అబిద్, వెంకట్, జయంత్, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

◆ అయోధ్యనగర్‌లో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని భరతసింహారెడ్డి ప్రారంభించారు. పేద ప్రజల నివాసిత ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. బస్తీ అధ్యక్షుడు యేసు, మల్లేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు



పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత కేఎం ప్రతాప్

దుండిగల్: తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతీక బోనాల పండగ అని బీఆర్ఎస్ సీనియర్ నేత కే కెఎం ప్రతాప్ అన్నారు. దుండిగల్‌లోని ఏడుగుళ్ల దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారికి వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చినంగి వెంకటేశం ముదిరాజ్, నేతలు బాల్‌రెడ్డి, సిహెచ్ మల్లేశ్, నర్సింహ గౌడ్, చందు, ప్రేమ్ కుమార్, మల్లేశ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి.. ట్రీగార్డు ఏర్పాటు చేసి..

నిజాంపేట్: పర్యావరణ పరిరక్షణకు కార్పొరేట్ సంస్థ ఉద్యోగులు నడుం బిగించారు. ఆదివారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్‌లోని అంబీర్ చెరువు వాకింగ్‌ట్రాక్‌ను ఆనుకుని 150 మంది హెచ్ఎస్‌బీసీ సంస్థ ఉద్యోగులు మొక్కలు నాటి వాటికి రక్షణగా ట్రీగార్డులను ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణకు తమ బాధ్యతని అన్నారు.

తవ్వి వదిలేస్తే ఎలా?



బాల్‌రెడ్డినగర్ రోడ్డులో గాంధీ విగ్రహం సమీపంలో తవ్విన దృశ్యం

రంగారెడ్డినగర్: ఏదైనా సమస్య తలెత్తినపుడు త్వరితగతిన పరిష్కరించాల్సిన అధికారులు తాత్సరం చేయడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాల్‌రెడ్డినగర్ ప్రధాన రోడ్డులోని గాంధీ విగ్రహం సమీపంలో వాటర్ వర్క్స్ పైపులైన్‌కు లీకేజీ తలెత్తడంతో రెండు రోజుల క్రితం జలమండలి సిబ్బంది ఆ ప్రాంతంలో తవ్వకాలు చేపట్టి, హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసి ఆపై పత్తా లేకుండా పోయారు. ప్రధాన రోడ్డు కావడంతో అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే పనులు పూర్తి చేసి రోడ్డుకు అడ్డుగా ఉన్న సిమెంట్ డెబ్రిస్‌ను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

ముగిసిన చండీయాగం



పూర్ణాహుతిలో పాల్గొన్న పవర్ టెక్ పరిశ్రమ అధినేత స్వామిగౌడ్, స్వప్న దంపతులు

రంగారెడ్డినగర్: గాంధీనగర్ పారిశ్రామికవాడలోని పవర్ టెక్ ట్రాన్స్‌ఫార్మర్స్ కంట్రోల్ సిస్టమ్ పరిశ్రమలో శ్రీశత చండీయాగ మహా పూర్ణాహుతి ఘనంగా జరిగింది. ఆషాఢ మాస బహుళ పంచమిని పురస్కరించుకుని ఈనెల 7న ప్రారంభమైన చండీయాగం ఆదివారం ముగిసింది. పవర్ టెక్ పరిశ్రమ అధినేత, గాంధీనగర్ ఇండస్ట్రీయల్ అసోసియేషన్ అధ్యక్షుడు పైడిపల్లి స్వామిగౌడ్, స్వప్న దంపతులు చండీయాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ఉద్యోగులు, కార్మికులు, యాజమాన్యం సాయితేజ గౌడ్, భరత్ గౌడ్, సందీప్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఐడీపీఎల్ జంక్షన్‌లో మల్టీపర్పస్ ఫ్రెష్ రూమ్



మల్టీపర్పస్ ఫ్రెష్ రూమ్ ఏర్పాటు చేయనున్న జంక్షన్ ఇదే..

జగద్గిరిగుట్ట: ఐడీపీఎల్ జంక్షన్ వద్ద మల్టీపర్పస్ ఫ్రెష్ రూమ్ గ్రేటర్ పరిధిలో ప్రజల సౌకర్యార్థ మల్టీపర్పస్ ఫ్రెష్ రూమ్స్ ఏర్పాటుకు జీహెచ్ఎంసీ రంగం సిద్ధం చేశారు. గ్రేటర్ ఉన్న 6 జోన్‌లలో వివిధ కూడళ్ల వద్ద సుమారు 23 మల్టీపర్పస్ ఫ్రెష్ రూమ్స్ కట్టడానికి ఓ ప్రైవేటు సంస్థతో జీహెచ్ఎంసీ ఒప్పందం కుదుర్చుకుంది. నిర్వహన బాధ్యత కూడా 14 సంవత్సరాల పాటు వారికే అప్పగించింది. దీనిలో బాగంగా కూకట్‌పల్లి జోన్‌లో ఐడీపీఎల్ జంక్షన్ వద్ద ఒకటి ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఈ చౌరస్తాలో లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి, జంక్షన్ అభివృద్ధిలో భాగంగా రూపురేకలు మారాయి. ఇక మల్టీపర్పస్ ఫ్రెష్ రూమ్స్ ఏర్పాటుతో మరింత కళ రాబోతుంది. మల్టీపర్పస్ ఫ్రెష్ రూమ్స్‌లో మూత్రశాలకు డబ్బులు చెల్లించే అవసరం లేకపోగా మరుగుదొడ్లు వినియోగానికి రూ.5, స్నానానికి రూ 7 పసూలు చేస్తారు. 4 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలట్స్ వివిధ కారణాల వలన సక్సస్ కాకపోవడంతో ఈసారి ఈ మల్టీపర్పస్ ఫ్రెష్ రూమ్స్ ఏర్పాటు ఓ సవాల్‌గా తీసుకున్నారు.

పేదల పక్షపాతి వంగవీటి మోహనరంగా

గాజులరామారంలో కాంస్య విగ్రహావిష్కరణ



వంగవీటి మోహనరంగా కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్: పేదల పక్షపాతిగా నిలిచిన దివంగత వంగవీటి మోహనరంగా ఆశయ సాధన బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు డాక్టర్ తోట చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం రంగ మిత్ర మండలి ఆధ్వర్యంలో గాజులరామారంలో ఏర్పాటు చేసిన వంగవీటి మోహనరంగా కాంస్య విగ్రహాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే వివేకానంద్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌లతో కలిసి ఆవిష్కరించారు.

◆ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని మోహన రంగా అక్కున చేర్చుకునేవారని అన్నారు. ఆయన హత్య కుట్రదారులు దర్జాగా తిరుగుతున్నా చట్టాలు వారిని శిక్షించ లేక పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీలో కొత్తగా ఏర్పడ్డ విజయవాడ జిల్లాకు వంగవీటి రంగ జిల్లాగా నామకరణం చేయాలని కోరారు. రాజకీయ పార్టీలు కాపు ఓట్లను దండు కునేందుకు రంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయే తప్ప వారి సంక్షేమాన్ని విస్మరిస్తున్నామయని మండిపడ్డారు.

◆ కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు వర్గాల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వంగవీటి మోహన్ రంగ కుమారుడు వంగవీటి రాధ, కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, విగ్రహ స్థలధాత రెడ్డి సాంబశివరావు, మిరియాల రాఘవరావు. కాపు సంఘం నాయకులు, రంగా అభిమానులు పాల్గొన్నారు.



మోహన రంగ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కూన శ్రీశైలంగౌడ్